COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 18 ఫిబ్రవరి, 2023.

## అనపర్తిలో రోడ్డుపై బైఠాయించిన పోలీసులపై చర్య తీసుకోవాలి
## – సిపిఐ(యం) డిమాండ్

చంద్రబాబు పర్యటన సందర్భంగా తూర్పుగోదావరి జిల్లాలో రెండో రోజు పర్యటనలో అనపర్తి వద్ద యాత్రను అడ్డగించి ముందుకు పోకుండా ఆటంకపరిచిన పోలీసులపై చర్య తీసుకోవాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

చంద్రబాబు సభకు ముందస్తు అనుమతి ఇచ్చి కూడా పోలీసులు చట్ట విరుద్ధంగా రోడ్డుపై వారే బైఠాయించటం, ట్రాఫిక్‌ని ఆటంకపరచడం చట్ట విరోధం. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే చట్ట విరుద్ధంగా వ్యవహరించడం నేరం. రాజకీయ కక్షతోనే ఇది చేసినట్లుగా ప్రజలకు అర్థమవుతుంది.

ఇప్పటికైనా ప్రభుత్వం ఇలాంటి తుంటరి పనులు మానుకొని ప్రజాస్వామ్య బద్ధంగా అన్ని రాజకీయ పార్టీలు స్వేచ్ఛగా సభలు జరుపుకోవడానికి అవకాశం ఇవ్వాలని పోలీసు శాఖను కోరుతున్నాము. రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ చర్యలను ప్రజాతంత్ర వాదులంతా ఖండించాలని కోరుతున్నాను.

(వి.శ్రీనివాసరావు)
రాష్ట్ర కార్యదర్శి